
రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



## సర్పంచ్‌గా వెంకట్ రెడ్డి ఏకగ్రీవం

**దుద్యాల్,నవంబర్ 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సంగాయిపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవమైనది. కాంగ్రెస్ అభ్యర్థి వెంకటరెడ్డిని సర్పంచ్ గా ఎన్నుకున్నారు. ఉప సర్పంచ్ గా బిఆర్ఎస్ పార్టీకిచెందినజగదీష్‌నాయక్‌ను ఎన్నుకున్నారు.వార్డు సభ్యులుగా గౌసొద్దీన్, శ్రీనివాస్, వెంకటేష్, నాజియా బేగం, అనూష, కళ్యాణి, సునీతా బాయిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రజాపాలనలో సెలెక్టెడ్ గ్రామంగా ఎన్నుకొని గ్రామాన్నిఅన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని పార్టీలకతీతంగాసంక్షేమ పథకాలు అందిస్తున్నారని గ్రామానికి 84 ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి అభివృద్ధి చేయడంతోనే మరోసారి వెంకట్ రెడ్డికి ఆకాశం కల్పించినట్లు గ్రామస్తులు తెలిపారు.



## పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన సిఐ రఘురాం

**ధారూరు,నవంబర్29ప్రభాతవార్త:**గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ క్లాస్టర్లు,క్లిష్టమైన పోలింగ్ స్టేషన్లను ధారూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘురాం సిబ్బందితో కలిసి శనివారంపరిశీలించారు. ఈ సందర్భంగా 34గ్రామ పంచాయతీ పరిధిలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నామినేషన్, పోలింగ్ కేంద్రాలు అక్కడ ఉన్న సౌకర్యాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికల నియమావళిసూచనలు ప్రతి ఒక్కరు పాటించాలనిసూచించారు. నామినేషన్ ప్రక్రియ నుంచిపోలింగ్‌ఫలితాలుముగిసేంతవరకు శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలుజరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఓటర్లు ప్రతి ఒక్కరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేసి ఓటు హక్కును వినియోగించుకోవాలనికోరారు. ఆయనతో హెడ్ కానిస్టేబుల్ రాజు, స్కూల్ ప్రధానోపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



పోలింగ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న సిఐ రఘురాం

## గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

### జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి, తదితరులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 29 ప్రభాతవార్త :** కందుకూర్ మండలం వైల్కుంట తాండలో నిర్వహించే గ్లోబల్ సమ్మిట్ కు సంబంధించి చేస్తున్న ఏర్పాట్లను పరిశీలిస్తూ ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలం వైల్కుంట తాండలో డిసెంబర్ 8 మరియు 9వ తేదీలలో గ్లోబల్ సమ్మిట్ నిర్వహించే ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పరిశీలించారు. వివిధ ప్రాంతాల నుండి దేశాల నుండి డెలిగేట్స్ వస్తున్న సందర్భంగా విమానాశ్రయం నుండి గ్లోబల్ సమ్మిట్ నిర్వహించే ప్రాంతం వరకు రోడ్లు పరిశుభ్రంగా ఉండాలని, గ్లోబల్ సమ్మిట్ నిర్వహించే ప్రాంతంలో పారిశుద్ధం చేపట్టాలని మున్సిపల్‌కమిషనర్లకు సూచించారు. చెత్తను ఎప్పటికప్పుడు తరలించాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లలో ఎక్కడ ఎలాంటి పొరపాట్లుకు తావ్వివకుండా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరూ తమ విధులని బాధ్యతో నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. రోడ్లపై ఎక్కడ ఎలాంటి చెత్త లేకుండా చూడాలని, గుంతలు లేకుండా, నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్, కందుకూరు ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, ఆర్అండ్‌బి అధికారులు,నేషనల్‌హైవేఅధికారులు,సంబంధితఇతరశాఖలఅధికారులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో భారీగా చేరికలు

### మహ్మదాబాద్‌లో బిఆర్ఎస్ పార్టీకి వార్ వన్‌సైడ్,కాంగ్రెస్ పార్టీకి షాక్




కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే కొప్పులు మహేష్ రెడ్డి

**పరిగి నవంబరు29,ప్రభాతవార్త :** మహ్మదాబాద్‌లో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది.శనివారం మహ్మదాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,సోషల్ సర్వీస్,దిద్దికాడి గోపాల్ తన 120 మంది అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి వారికి ండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొప్పులు మహేష్ రెడ్డి మాట్లాడుతూ...డిసెంబరు11నజరగబోయేస్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు అడుగులు వేయాలని దిశనిర్దేశం చేశారు.రాబోయే ఎన్నికల్లో అన్ని గ్రామపంచాయతీలో బిఆర్ఎస్ జెండా ఎగురవేయాలని అన్నారు.

## కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులనే సర్పంచ్‌గా గెలిపించాలి

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి



**కొడంగల్,నవంబర్ 29ప్రభాతవార్త:**ప్రస్తుతం జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులనే సర్పంచ్‌లుగా ఎన్నుకోవాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి అన్నారు.శనివారం కొడంగల్ పట్టణంలోని తన నివాసంలో పర్సాపూర్ గ్రామసర్పంచ్ అభ్యర్థికన్నంరాధాతో పాటు కార్యకర్తలతో కలిసి మాట్లాడారు.కార్యకర్తలు కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్దులను గెలిపించుకోవాలనిసూచించారు.ఒకేపార్టీనుండిఇద్దర ఇద్దరు అభ్యర్దులుపోటీచేస్తే ఇతరపార్టీలకుచెందినఅభ్యర్దులుగెలిచేఅవకాశం ఉంటుందన్నారు. అందుకోసం గ్రామాల్లో అభ్యర్దులు సమన్వయం చేసుకోవాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్దులు గెలిస్తే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని అందడంతో గ్రామానికి అధిక నిధులువస్తాయని ప్రచారంలో ప్రజలకు వివరించాలని సూచించారు .ఈ సందర్బంగా కాంగ్రెస్‌పార్టీ నాయకులు మాజీసర్పంచ్ కన్నంశ్రీనివాసరెడ్డి ,కన్నం వెంకటేష్,సూరిశ్రీశైలంతదితరులున్నారు.


## చేవెళ్ల లో రోగులకు పండ్ల పంపిణీ..

**చేవెళ్ల, నవంబర్ 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక ఘట్టమైన దీక్షా దివాస్ ను పురస్కరించుకుని ఈరోజు చేవెళ్ల మండల కేంద్రంలోమండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో, మండల కేంద్రంలోని షాబాద్ చౌరస్తా వద్ద జెండా ఎగురవేశారు. ముఖ్య అతిథిగా నియోజక వర్గ మాజీ ఇన్చార్జి దేశమల్ల ఆంజనేయులు గారు హాజరయ్యారు.జెండా ఆవిష్కరణ అనంతరం, నాయకులు మరియు కార్యకర్తలు ప్రభుత్వ హాస్పిటల్‌కు చేరుకుని, రోగులకు పండ్లు పంపిణీ చేసి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.చేవెళ్ల మండల బీఆర్ స్ అధ్యక్షుడు: పెద్దోళ్ల ప్రభాకర్ మాట్లాడుతూ నవంబర్ 29 అనేది తెలంగాణ చరిత్రలో ఒక చారిత్రక దినం.సాక్షాత్తు ఉద్యమ సారథి, మన నాయకులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు “తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో“ అనే నినాదంతో ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్న రోజు.ఈ దీక్ష, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కీలక మలుపుగా నిలిచింది అని గుర్తు చేశారు.చేవెళ్ల నియోజకవర్గం మాజీ ఇన్చార్జి దేశమల్ల ఆంజనేయులు మాట్లాడుతూ కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అని దీక్షకి పూనుకున్న రోజు“ఆ దీక్ష ఫలితమే.... మన మండలంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి, కృషి చేయాలన్నారుమార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బ్యాగరి నర్సింలు,రామ గౌడ్,చాకలి కృష్ణ,అబ్దుల్ ఘని, ఊరడి రాంప్రసాద్, రాఘవేందర్ రెడ్డి, బ్యాగరి సుదర్శన్, ఉపేందర్ రెడ్డి,మజార్,రవికుమార్, మహేందర్ యాదవ్,మహేందర్ ,సుదర్శన్‌రెడ్డి, కుమార్ గౌడ్,పాల్గొన్నారు

# కాంగ్రెస్‌లో అంతర్గత కుమ్ములాటలు

**పలు గ్రామాలలో బహుముఖ పోటీ తిష్టవేసిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రుల అల్లుడు పోటీ రాత్రి వరకూ నామినేషన్లు**

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో తొలి దశ నామినేషన్ల ఘట్టం పూర్తయింది. తాండూరు, కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని జీపీలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఏ గ్రామానికి వెళ్లినా అధికార కాంగ్రెస్ పార్టీలోనే సర్పంచ్ పదవి కోసం పోటాపోటీగా నామినేషన్లు వేశారు. పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ధీటుగా పోటీకి తహతహ లాడుతున్నారు. తాండూరులో ఎమ్మెల్యే బీ.మనోహర్‌రెడ్డి వివిధ మండలాల్లో పర్యటించి అభ్యర్థుల చేత నామినేషన్లను వేయించారు. కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి స్థానికంగా ఉంటూ నామినేషన్ల ఘట్టంపై ఆరా తీశారు. ఈ ఎన్నికలను అధికార పార్టీ అగ్రనేతలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నా సొంత పార్టీలో ముసలం పుట్టుకొచ్చింది. అగ్రనేతలను ఖాతరు చేయకుండా నామినేషన్లను వేయడం గమనార్హం. గతంలో రాజకీయ పార్టీల ప్రమేయం పెద్దగా లేకుండానే పంచాయతీ ఎన్నికలు సాఫీగా సాగేవి. గెలుపొందిన తర్వాత సర్పంచ్ స్థానిక ఎమ్మెల్యేలను గౌరవ పూర్వకంగా కలిసి గ్రామాల అభివృద్ధి గురించి విజ్ఞప్తి చేసేవారు. అందుకు భిన్నంగా ప్రస్తుత ఎన్నికలు రాజకీయ పార్టీలే ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఫలితంగా ద్విముఖ,త్రిముఖ,చతుర్ముఖపోటీని మించి పోయారు. పలు చోట్ల బహుముఖ పోటీ కూడా ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. విత్రాల తర్వాత బరిలోనిలిచే అభ్యర్థులెవరో తేలిపోతుంది. ఈ రెండు నియోజకవర్గాలలోరాత్రి9గంటల వరకూ నామినేషన్ల ప్రక్రియ సాగింది. ఇలా ఉండగా తాండూరులో దివంగత మాజీ మంత్రులు ఎం.మాణిక్‌రావు, ఎం.చంద్రశేఖర్,మాజీ ఎమ్మెల్యే ఎం.నారాయణరావు అల్లుడైన వెంకటేష్ కూడా సర్పంచ్ బరిలోకి దిగారు. ఆయన కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నారు. వెంకటేష్‌కు పోటీగా మాజీ ఎంపీపీ కరుణ మరిది అనూప్ ప్రసాద్ కూడా కాంగ్రెస్ తరపున నామినేషన్ వేశారు. కరుణ భర్త అజయ్ ప్రసాద్ కూడా మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లోనే కాంగ్రెస్ పార్టీలో చేరారు. బలమైన అనుచరవర్గం ఉన్న ఈ అభ్యర్థుల్లో విజయం ఎవరిని వరిస్తుందో వేచి చూడాల్సిందే. ఒకే పార్టీ తరపున నామినేషన్లు వేసిన వారిద్దరి మధ్య ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సయోధ్య కుదర్చుతారా లేదా చర్చనీయంగా మారింది. కొడంగల్ నియోజకవర్గంలో కూడా మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి ఫాలోవర్స్ పలుచోట్ల బరిలోకి దిగారు. బీఆర్ఎస్ కూడా ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. మాజీ ఎమ్మెల్యేలు పట్నం నరేందర్‌రెడ్డి, పైలెట్ రోహిత్‌రెడ్డి తమ నియోజకవర్గాలలో అభ్యర్థులను బరిలోకి దించారు.పెద్దేముల్‌మండలంలోకాంగ్రెస్‌పార్టీ నేత నర్సింహులు బీఆర్ఎస్‌లో చేరారు.



యాలాల మండలం కోకట్‌లో నామినేషన్ వేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి.

## ధాన్య కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

### జిల్లా అదనపు కలెక్టరన విజయేందర్‌రెడ్డి

**వరిధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి**

**..ంద్రాల్లో రైతుల పట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 29, ప్రభాతవార్త:** జిల్లాలో వరిధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, ఏ కేంద్రంలోనైనా రైతుల పట్ల కొనుగోలులో నిర్లక్ష్యం, అజాగ్రత్త ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి హెచ్చరించారు.శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో సంబంధిత శాఖల అధికారులతో, ఇన్‌చార్జిలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇన్‌చార్జిలు అప్రమత్తంగా ఉండాలని, బాధ్యతాయుతంగా వ్యవరించాలని, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. ట్యాబ్‌లలో ఎంట్రీలు ఆలస్యమైతే రైతులకు చెల్లింపులపై ప్రభావితం అవుతుందని, ప్రతి ఎంట్రీ అదే రోజున పూర్తి చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో వరిధాన్యం విక్రయించుకున్న రైతులకు 48గంటల్లో చెల్లింపులు రైతుల ఖాతాలో జమ అవుతాయని అన్నారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండ తగు ఏర్పాట్లు ఇన్‌చార్జిలు చూడాలని, ప్రతి కేంద్రం సమర్ధవంతంగా పనిచేసేలా చూడాలని ఆయన ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో పౌరసరఫరాల మేనేజర్ సుగుణబాయి, డిఎస్ఓ శ్రీనివాస్‌రెడ్డి, డిసిఓ వెంకట్‌రెడ్డి, ఎఓలు, ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో వరిధాన్యం కొనుగోలు

## స్థానిక ఎన్నికల్లో తగ్గిన కోలాహలం

### తొమ్మిది గ్రామాలను మున్సిపాలిటిలో విలీనంతో తగ్గిన జోరు,

### ఆశించిన రిజర్వేషన్‌లు రాని వ్యక్తుల అసంతృప్తి,

**మొయినాబాద్, నవంబర్ 29, ప్రభాతవార్త :** మొయినాబాద్ గ్రామ పంచాయితీ ఎన్నికల్లో తగ్గిన కోలాహలం, గ్రామాల్లో రంజుకెక్కని ప్రచారం హోరు, రచ్చబండల పై ఎన్నికల చర్చఊసేలేదు, మొయినాబాద్ మండలంలో గతంలో 28 గ్రామపంచాయితీలు ఉండగా అభివృద్ధి ఆర్థికంగా ముందున్న 9 గ్రామాలను తీసుకెల్లి మున్సిపాలిటిలో చేర్చారు, గతంలో సర్పంచ్ ఎన్నికలకు నెలల ముందే సభలు సమావేశాలు, గ్రామాల్లో ఇంటింటికి వెల్లి పలకరించడాలు, సమస్యలు అడిగితెలుసుకొని నాకు అవకాశం ఇవ్వండి నేను నిబద్ధతతో పనిచేస్తానని ముందస్తు ప్రచారాలు తారాస్థాయికి చేరేవి, కాని ఇప్పుడు మొయినాబాద్‌లో మిగిలిన 19 గ్రామాలకు పంచాయితి ఎన్నికలు ఉండగా ఏగ్రామంలోప్రచార హోరులేదు, ముందస్తు బుజ్జగింపులు, ప్రచారాలు కనిపించడంలేదు, గ్రామాల్లో పార్లమెంటు ఎన్నికల కంటే పెద్ద ఎత్తున గ్రామాల్లో ఎన్నికల పండుగ కేవలం పంచాయితీ ఎన్నికల్లోనే జరిగేది, అది ఇప్పుడు కనుమరుగైనట్లు కనిపిస్తుందని స్థానికులు అనుకుంటున్నారు.

దినికి కారణం ఏంటి గత ఐదేళ్లుగా గ్రామాల్లో సర్పంచ్ పదవి ఆశించి సొంత నిధులతో అభివృద్ధి కార్యాక్రమాలు, ప్రజా అవసరాలను ఏర్పాటుచేసి, గ్రామం పై ఐదేళ్ళు సేవాకార్యాక్రమాలు చేసి ఎదురుచూస్తుండగా ఆశించిన రిజర్వేషన్‌లు రాకపోవడంతో పోటీదారుల్లో తీవ్ర అసంతృప్తి మొదలైంది, పోటాపోటిగా గ్రామాల్లో సేవా కార్యాక్రమాలు నిర్వహించిన వారికి అనుకూలంగా రిజర్వేషన్లు రాకపోవడంతోవారే పోటీలో ఉంటారు, మాకేందుకు అనుకొని పోటిలో ముందస్తుంగా ఉండకపోవడమే ఎన్నికల్లో జోరుతగ్గిందని గ్రామాల్లో రచ్చబండ పై సాయం కాలం ఎన్నికల చర్చ ఊసే కనిపించడంలేదు, ఇదంతా కారణాలు ఏమైనా గతంలోని గ్రామ పంచాయితి ఎన్నికలతో పోల్చుకుంటే ఈ సారి పంచాయితి ఎన్నికల్లో పోటీ, పోరు, జోరు తగ్గినట్లు స్థానికులు తెలుపుతున్నారు,

## జిల్లాల్లో బిఆర్ఎస్ దీక్షాదివస్

### పాల్గొన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకులు




మేడ్చల్ జిల్లాలో జిల్లా బిఆర్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన దీక్షాదివస్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకుల దృశ్యం

**జిల్లా నుంచి పెద్ద ఎత్తున పాల్గొన్న గులాబి శ్రేణులు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 29, ప్రభాతవార్త:** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా బిఆర్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయ ప్రాంగణంలో దీక్షాదివస్ కార్యక్రమం జరిగింది. శనివారం మేడ్చల్‌జిల్లాలోనికుత్బుల్లాపూర్‌నియోజకవర్గంలోని దుండిగల్-గండిమైసమ్మలోగలజిల్లాబిఆర్ఎస్‌కార్యాలయం (తెలంగాణ భవన్)లో జిల్లా పార్టీ అద్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ ఆధ్వర్యంలో దీక్షాదివస్ కార్యక్రమంజరిగింది.దీనిలో మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్‌మల్లారెడ్డి,ఎమ్మెల్యేలు మర్రి రాజశేఖర్‌రెడ్డి, కెపివివేక్‌గౌడ్,ఎం.కృష్ణారావు,బి.లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, నవీన్‌రావు, పార్లమెంట్ పార్టీ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, వివిధ నియోజకవర్గాల పార్టీ ఇన్‌చార్జిలు, రాష్ట్ర, జిల్లా, అసెంబ్లీ, మండల,మున్సిపాల్టీల నుంచి బిఆర్ఎస్ నాయకులు,పార్టీకి చెందినప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కెసిఆర్ చేసినఅమరణ నిరహారదీక్షతోనే ప్రత్యేకతెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని పార్టీశ్రేణులస్పష్టం చేశారు మేడ్చల్ జిల్లాలోని మేడ్చల్, మల్కాజ్‌గిరి, కుత్బుల్లాపూర్,కూకట్‌పల్లి,ఉప్పల్ నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు, పార్టీ గులాబి శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థలానికి వేసిన కంచె తొలగింపు

### వార్తా కథనానికి స్పందన



పార్కు స్థలంలోని కడీలను తొలగిస్తున్న మేడ్చల్ మున్సిపల్ సిబ్బంది .

**మేడ్చల్, నవంబర్ 29, ప్రభాతవార్త :** ప్రమాదంలో పార్కు స్థలాలు అనే శీర్షికతో వార్తలో శనివారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మేడ్చల్ మున్సిపల్ పరిధి మేడ్చల్-గిర్మాపూర్ రోడ్డులో సుమారు 40 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన శ్రీనివాస్ నగర్ కాలనీ లే అవుట్‌లోని 266 గజాల పార్కు స్థలాన్ని ఇటీవల కొందరు వ్యక్తులు రాత్రివేళల్లో చదును చేసి, గుంతలు తవ్వి, కడ్డీలు వేసి ఏర్పాటు చేసిన అనుమానాస్పద పనులపై అధికార యంత్రాంగం స్పందించింది.పార్కు స్థలం కబ్జాపై వచ్చిన వార్త కథనానికి మున్సిపల్ కమిషనర్ తమ సిబ్బందిని పంపించి పరిశీలించిన అనంతరం శనివారం అక్కడ ఇటీవలగా ఏర్పాటు చేసిన కంచెలను తక్షణమే తొలగించాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది కడ్డీలను తొలగించారు.వార్త కథనం ప్రచురణకు అధికారులు స్పందించి చర్యలు తీసుకున్న ఈ ఘటనకు స్థానికులు సంతోషాన్ని వ్యక్తం చేశారు, ఈ ఘటనతోపాటు మేడ్చల్ పట్టణంలోని పాత లేఅవుట్లలో ఉన్న పార్కులు, రోడ్లు, కమ్యూనిటి స్థలాలపై పత్రాల సమీక్షఫీల్డ్ సర్వేటౌన్ ప్లానింగ్ పరిశీలనలాంటివి తక్షణమే చేపట్టాలని కమిషనర్ సంబంధిత శాఖలకు సూచించినట్లు సమాచారం.శ్రీనివాస్‌నగర్ కాలనీపార్కు స్థలంపై అక్రమ కదలికలను నిలిపివేయడం స్థానికులకు ఊరట కలిగించినప్పటికీ, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పాత లేఅవుట్లన్నింటిపై సమగ్ర పరిశీలన తప్పనిసరిగా చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## మొయినాబాద్‌లో ఎన్నికల భద్రతా ఏర్పాట్లు

**పోలీసులు ఫ్లాగ్‌మార్చ్, శాంతి భద్రతలకు ప్రత్యేక ఏర్పాట్లు,**

**నింధనలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు ఇన్స్పెక్టర్ పవన్‌కుమార్ రెడ్డి**

**మొయినాబాద్, నవంబర్29, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ ఎన్నికలను శ్రాంతియుతంగా నిర్వహించేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు, మొయినాబాద్ పోలీస్టేషన్ పరిధిలో శాంతి భద్రలు సమగ్రంగా కొనసాగేందుకు ఇన్స్పెక్టర్ పవన్‌కుమార్ రెడ్డి పర్యావేక్షణలో పోలీసులు సిబ్బందితో కలిసి బాకారం మరియు నాగిరెడ్డిగూడగ్రామాల్లో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు, ఈ సందర్భంగా సిఐ పవన్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎలాంటి ఆవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రజలు భయభ్రాంతులకుగురికాకుండా ఎన్నికలను స్వేచ్ఛగా శాంతియుతంగా నిర్వహించేందుకు అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు చేప్పట్టామన్నారు, గ్రామాల్లో పర్యటన చేస్తు ప్రజలకు చట్టం చేతిలో ఉందని అక్రమ కార్యాకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ తెలిపారు, ఎన్నికల సమయంలో ఎలాంటి అనుచిత కార్యాకలాపాలుభెధిరింపులుగుంపుల గోడవలు సహించబోమన్నారు, మద్యం పంపిణి డబ్బు పంపిణి ఇతర అక్రమ ప్రయోజనాలు పూర్తిగా నిషేధించబడ్డాయని గుర్తుచేశారు, శాంతి భద్రతలు కాపాడేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు, గ్రామ ప్రజలు ఎన్నికల పోటి అభ్యర్దులు పోలీసుల చర్యలను అభినందిస్తూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు,



## గౌలిగూడ నుంచి భద్రాచలం విజ్ఞాన యాత్ర



విజ్ఞాన యాత్ర బస్సు ను ప్రారంభించిన కార్పొరేటర్ జి.శంకర్‌యాదవ్

**బేగంబజార్, నవంబర్ 29ప్రభాతవార్త:** మహారాజ్ గంజ్‌లోని సావిత్రి ఉన్నత కన్య పాఠశాల బాలికల51 విద్యార్దినీలు,ఉపాధ్యాయులు కలిసి గౌలిగూడ నుంచి భద్రాచలంకు విజ్ఞాన యాత్రను చేపట్టారు.ఈయాత్రను బేగంబజార్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ గొంటి శంకర్ యాదవ్ విజ్ఞాన యాత్రకు బస్సు ను ఏర్పాటు చేశారు.విజ్ఞాన విహార యాత్రకు భద్రాచలంలోని శ్రీరామచంద్రస్వామిని దర్శించుకునేందుకు వెళ్లారు.ఈయాత్రకు పాఠశాల ప్రిన్సిపల్ సీతాలత సారథ్యం వహించారు.ఉపాధ్యాయులు రాణి,అన్నపూర్ణ,సులోచన,కార్యక్రమంలో వెంకటరమణ,బాబుగురు,కట్టమల్లేశం,జెల్ల శ్యామ్‌యాదవ్, కట్ట రమేష్ ముదిరాజ్,బండక్రాంతి,స్వప్న,తరుణ్‌యాదవ్ పాల్గొన్నారు.

## జెహెచ్‌పిఎస్‌లో ఆకట్టుకున్న ల్యాండ్ ఆఫ్ ది స్టోరీస్




కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ప్రదర్శన

**జూబ్లీహిల్స్, నవంబర్ 29, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్(జెహెచ్‌పీఎస్)లోయూకేజీ, ఎల్‌కేజీ విద్యార్థులకు ల్యాండ్ ఆఫ్ ది స్టోరీస్ పేరుతో ప్రతిభాదర్శన్ కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని, సృజనాత్మకతను వెలికితీయడానికి నిర్వహించిన ఈ వేడుకలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మూడు భాషల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విధూమోహన్ తెలిపారు. చిన్నారులు పంచతంత్రం కథలను, పురాణాలు, పౌరాణిక కథల ఆధారంగా ఇక్కడ తమ ప్రతిభను ప్రదర్శించారన్నారు. పాఠశాల డైరెక్టర్ ఎం. వరలక్ష్మి మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతికతకు దగ్గరవుతున్న చిన్నారులను ఇలాంటి కార్యక్రమాల ద్వారా మానవసంబంధాలు పెంచే దిశగా, వారిలో కొత్త కోణాన్ని ఆవిష్కరించే దిశగా ఈ ప్రయత్నం చేసినట్లు తెలిపారు. పాఠశాల ప్రెసిడెంట్ ఎ. మురళీముకుంద్ మాట్లాడుతూ.. చిన్నారులతో తల్లిదండ్రులు ఎక్కువ సమయం గడపాలని సూచించారు. రాబోయే విద్యా సంవత్సరం అంతర్జాతీయ కరిక్యులంతో వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కాంచన వల్లితోపాటు పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారు చేసిన నృత్య, నాటిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## దేవాదాయశాఖలో డైరెక్టర్ రిక్రూట్‌మెంట్‌ను రద్దు చేయాలి : అర్చకులు



కమీషనర్‌ను కలిసిన దేవాదాయశాఖ అర్చకులు

**గన్‌ఫౌండ్రి, నవంబర్ 29ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ శాఖలో డైరెక్టర్ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని కోరుతూ తెలంగాణ దేవాదాయ అర్చక,ఉద్యోగ,ఐక్య కార్యాచరణ సమితి దేవాదాయశాఖ కమీషనర్‌ను కలిసి వినతి పత్రం అందచేశారు.ఈమేరకు దశాబ్దకాలానికిపైగా దేవాలయాల్లో సేవలందిస్తున్న అర్చక,ఉద్యోగులను రెగ్యూలరైజ్ చేయాలని జి.ఓ121 సవరణ చేయాలని,కారుణ్య నియామక ఉద్యోగులకు గ్రాంట్-ఇన్-ఎయిడ్‌లో ప్రాధాన్యతకల్పించాలని డిమాండ్ చేశారు.నోటిఫికేషన్ పూర్తిగా అన్యాయమై,దశాబ్ద కాలంగా చాలీచాలని జీతంతో,అపార కష్టాలతో దేవాలయాల్లో సేవలందిస్తున్న వేలాది అర్చక ఉద్యోగుల సేవలను పూర్తిగాపరిగణనలోకి తీసుకోకుండా జారీ చేసినట్లు ఆవేధన వ్యక్తం చేశారు.దేవాదాయ శాఖ కమీషనర్‌నుగ్రేటర్ హైదరాబాద్ జె.ఎ.సి ప్రధాన కార్యదర్శి అర్చక కరణం మహేష్‌శర్మ,జె.ఎ.సి చైర్మన్ గంగుఉపేంద్ర శర్మ,ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జె.ఎ.సి కాండూరి కృష్ణమాచారి,పరాశరం రవీంద్రచార్యులు,చింతపట్ల బద్రీనాథ్, కరణం మహేష్‌శర్మ,చంద్రశేఖర్‌శర్మ, బండారిజగపతి, సురేష్, చంద్రశేఖర్,త్రిపుర్ణయశర్మ,ప్రసాదు,గణేశ్‌గౌడ్,రాము,సర్వేష్,అనురాధ,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అద్భుతంగా సాగిన శాస్త్రీయ సంగీత కచేరి





చిక్కడపల్లి అరోరా డిగ్రీ , పిజి కళాశాల సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో శాస్త్రీయ సంగీత కచేరి నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి నవంబర్ 29 (ప్రభాతవార్త ) :** చిక్కడపల్లి అరోరా డిగ్రీ , పిజి కళాశాల సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో శనివారం ట్రైసానిక్ పేరుతో శాస్త్రీయ సంగీత కచేరి నిర్వహించింది. ఈ కార్యక్రమం భారతీయ శాస్త్రీయ సంగీతంలోని వివిధ రూపాలపై ప్రస్తుత తరం ఆసక్తిని పెంచేందుకు, అలాగే భారతీయ సంస్కృతి మరియు సంప్రదాయాలపై గౌరవభావం కలిగించేందుకు ఏర్పాటు చేసారు. ఎన్. వి. రమణ సహకారంతో జరిగిన ఈ సంగీత కార్యక్రమంలో ఇటు కర్ణాటక సంగీతానికి చెందిన అన్నమాచార్య కీర్తనలతో పటు మరోవైపు పాశ్చాత్య సంగీతంతో కలయికతో కార్యక్రమం అలరించింది. కార్యక్రమం అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. సి. అజయ్ కుమార్ ఎంతో అద్భుతంగా సంగీత కార్యక్రమాన్ని నిర్వహించిన కళాకారులను సత్కరించారు.

## పేదలకు సహాయం చేయాలి

**అఫ్జల్‌గంజ్, నవంబర్ 29ప్రభాతవార్త:** జాంబాగ్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ తల్లిశీలా వతి బాయ్ జైస్వాల్ జ్ఞాపకార్ధం నిరుపేద మహిళలకు చీరెలను అందచేశారు.గౌలిగూడ రామమందిరం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళలకు శీతాకాలం కావడంతో సుమారు వంద మంది మహిళలకు బ్లాకెంట్లను అందచేశారు.ఈకార్యక్రమంలో కాజల్, కల్పన,స్వప్నరచ్చన,అనిల్,సంజయ్,ప్రవీణ్,హరినాథ్ పాల్గొన్నారు.



మహిళాలకు బ్లాంకెట్లు అందచేస్తున్న కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్

# ఘనంగా బిఆర్ఎస్ దీక్షా దివస్



అన్నా నగర్ చౌరస్తాలో దీక్ష దివస్‌లో పాల్గొన్న తెలంగాణ బిఆర్ఎస్ నేతలు గజ్జెల నాగేశ్,టి.ఎన్.శ్రీగణేశ్,నర్సింహ్మా ముదిరాజ్



బోయిన్‌పల్లి ప్లేగ్రౌండ్ వద్ద దీక్షా దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న బిఆర్ఎస్ నేతలు జక్కుల మహేశ్వర్‌రెడ్డి,పాండు యాదవ్,లోకనాథం తదితరులు



మాధవరం నగర్ కాలనీ డివిజన్ పార్టీ కార్యాలయంలో దీక్ష దివస్ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ రోజాదేవి



రాంగోపాల్‌పేట డివిజన్ పరిధిలోని ఓల్డ్‌బోయిగూడా బిఆర్ఎస్ కార్యాలయంలోదీక్షా దివస్ సందర్భంగా కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న అత్తెల్లిఅరుణాగౌడ్,శ్రీనివాస్‌గౌడ్ తదితరులు.




పార్శిగుట్ట చౌరస్తాలో దీక్ష దివస్ సందర్భంగా కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తున్న ముషీరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ నేతలు




రాంనగర్ డివిజన్ పూర్వ అధ్యక్షుడు రేషన్ మల్లేష్, పార్టీ సీనియర్ నేతలు సిరిగిరి శ్యామ్ బృందం ఆధ్వర్యంలో దీక్ష దివస్ సందర్భంగా కెసిఆర్ చిత్రపటానికి మాజీ కార్పొరేటర్, బిఆర్ఎస్ సీనియర్ నేత వి.శ్రీనివాస్ రెడ్డి పాలాభిషేకం నిర్వహించిన దృశ్యం



కిషన్‌బాగ్ డివిజన్‌లో జరిగిన దీక్ష దివస్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సెట్విన్ చైర్మన్ మీర్



దీక్షా దివాస్ సందర్భంగా నార్సింగిలోని ప్రభుత్వ పాఠశాల ముందు గులాబీ జెండాను ఆవిష్కరిస్తున్న అధ్యక్షులు కె.విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు.



దీక్ష దివస్ కార్యక్రమంలో భాగంగా మైలార్దేవ్‌పల్లి డివిజన్ యూత్ అధ్యక్షులు అక్కెం రాఘవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆనాటి తెలంగాణ ఉద్యమకారులను పూలమాలలతో , శాలువాలతో వారిని ఘనంగా సత్కరించిన దృశ్యం

## పౌల్ట్రీ ఇండియా ఎగ్జిబిషన్‌కు విశేష స్పందన

**-ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి ఎంపీ లక్ష్మణ్**

**హైదరాబాద్, నవంబర్ 29,ప్రభాతవార్త:** దక్షిణాసియాలోనే అతిపెద్ద పౌల్ట్రీ ఎగ్జిబిషన్ పౌల్ట్రీ ఇండియా ఎగ్జిబిషన్ కు విశేష స్పందన లభించిందని పౌల్ట్రీ ఇండియా అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బయాస్ అన్నారు. ఇ నెల 25 నుండి మూడు రోజులపాటు హైటెక్స్‌లో జరిగిన ఎగ్జిబిషన్ ముగిసింది.దీనికి ముఖ్యఅతిధిగా బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో గుడ్ల ఉత్పత్తిలో రెండో స్థానంలో చికెన్ ఉత్పత్తి లో నాల్గోవ స్థానంలో ఉండడం దేశానికే గర్వ కారణం అన్నారు. గుడ్డు వినియోగం విషయంలో కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని మాల్ న్యూట్రిషన్ విషయంలో గుడ్డు వినియోగం చాలా అవసరమని నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పేరుతో అనేక సబ్సిడీ కార్యక్రమాలు మోడీ సర్కార్ చేస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ పౌల్ట్రీ రంగాన్ని అన్ని విధాల అదుకోవాలని, అప్పుడే ఈ రంగం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బయాస్ మాట్లాడుతూ వివిధ దేశాల నుండి యాభై వేల పైగా సందర్శకులు



ఎగ్జిబిషన్ నిర్వాహకులతో మాట్లాడుతున్న ఎంపి లక్ష్మణ్ తదితరులు

వచ్చారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి పౌల్ట్రీ రంగానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం పౌల్ట్రీ రైతులకు 40 ఫీట్ల రోడ్ల అనుమతి నిబంధనను తొలగించాలని, కొత్తగా పౌల్ట్రీ పరిశ్రమను ఏర్పాటు చేసుకునే వారికి విధించిన హెచ్ఎండిఏ నిబంధనను తొలగించి పౌల్ట్రీ రైతులకు ఉపశమనం కల్పించాలని అలా జరిగితే పౌల్ట్రీ పరిశ్రమ మరింత మెరుగుపడుతుందని అన్నారు. పక్క రాష్ట్రాలయిన ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వలవలె పౌల్ట్రీ రైతులకు విద్యుత్ సబ్సిడీ కల్పిస్తే పౌల్ట్రీ రంగం తెలంగాణలో నెంబర్ వన్ అవుతుందని తెలియచేశారు.

## బిగినేపల్లి చక్రపాణి ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలి

**చిక్కడపల్లి నవంబర్ 29 (ప్రభాతవార్త ) :** ఆర్యవైశ్య ప్రముఖులు బిగినేపల్లి చక్రపాణి ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ , రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. శనివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో అవోపా హైదరాబాద్ ఆర్య వైశ్య ఆఫీసియల్స్ , ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బిగినేపల్లి చక్రపాణి ప్రథమ వర్ధంతి సందర్భంగా సుస్వర సినీ సంగీత విభావరి,"వధువు కావాలి!" యువ హాస్య నాటిక కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా హాజరై ప్రసంగించారు. చక్రపాణి జీవితం అందరికీ ఆదర్శం అని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాస్ గుప్త నాగేటి సాలల్ల నా తెలంగాణ నా తెలంగాణ పాట పాడారు. ఈ కార్యక్రమంలో అవోపా హైదరాబాద్ అధ్యక్షుడు ఆర్. నమః శివాయ, ప్రధాన కార్యదర్శి ఎం . రవి గుప్తా కోశాధికారి మాకం బద్రినాథ్, తెలంగాణ ఆవోపా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు




జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త, చిత్రంలో ఆవోపా హైదరాబాద్ అధ్యక్షుడు ఆర్. నమః శివాయ, ప్రధాన కార్యదర్శి ఎం . రవి గుప్తా కోశాధికారి మాకం బద్రినాథ్ తదితరులు

మలిపెడ్డి శంకర్, పోలా శ్రీధర్ , ఆర్థిక కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ నాటిక ప్రదర్శనలో డాక్టర్ మల్లేష్ బలాస్టు, ఆర్.నమః శివాయ, రవి గుమి, మకాం బద్రీనాథ్, గంధం వేణుగోపాల్, సమీ వెంకట సంపత్ కుమార్, కె.నాగేశ్వర్ రావు లు అద్భుతంగా ప్రదర్శించారు.

## బిసి రిజర్వేషన్‌లు అమలు జరిపాకే ఎన్నికలు నిర్వహించాలి : సిద్దేశ్వర పటేల్

**సికింద్రాబాద్, నవంబర్ 29 ప్రభాతవార్తః** రేవంత్ రెడ్డి ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఎన్నికలకు ముందే ఇస్తానని ఇచ్చిన మాట తప్పి, ఇప్పుడు సంస్థల స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చారని హిందూ బిసి మహాసభ జాతీయ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర పటేల తెలిపారు. సందర్భంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీసీ రిజర్వేషన్ అమలు పరచి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని హిందూ బిసి మహాసభ జాతీయ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర పటేల్ దుండిగల్ మున్సిపాలిటీ చర్చి గాగిల్లాపూర్ తనఇంటి ముందు శుక్రవారం ఉదయం 10 గంటలకు ఆమరణ దీక్షకు కూర్చుంటే తెల్లవారుజామున మూడు గంటలకు అరెస్టు చేసి తీసుకొచ్చి గాంధీ హాస్పిటల్‌లో పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



హిందూ బిసి మహాసభ జాతీయ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర పటేల్‌కు సంఘీభావం తెలుపుతున్న సంఘాల నేతలు

ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు రిజర్వేషన్‌ను ఖచ్చితంగా అమలు జరిపిన తరువాతనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆస్పత్రిలో వివిధ సంఘాల ప్రజాప్రతినిధులు నాయకులు వచ్చి ఆయనకు సంఘీభావం ప్రకటిస్తున్నారు.

## గ్యాస్ మిక్చర్ వల్లనే గోమతి ఎలక్ట్రానిక్ షోరూమ్‌లో అగ్నిప్రమాదం

**చార్మినార్, నవంబరు 29 ప్రభాతవార్త :** పాతబస్తీ లాల్‌దర్వాజ చౌరస్తాలోని గోమతి ఎలక్ట్రానిక్ షోరూమ్‌లోగ్యాస్ మిక్చర్ అవ్వటం వల్లనే ఈ నెల 24వ తేదీ రాత్రి అగ్ని ప్రమాదం జరిగిందని,ఎటువంటి పేలుడు జరగలేదని దక్షిణ మండలం డిసిపి కిరణ్ ఖారే ప్రభాకర్ తెలిపారు.శనివారం సాయంత్రం దక్షిణ మండలం డిసిపి కిరణ్ ఖారే ప్రభాకర్,ఫైర్ ఇంజన్ డిపార్టుంట్,విద్యుత్ విభాగం అధికారులతో కలిసి గోమతి ఎలక్ట్రానిక్ షో రూమ్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోమతి ఎలక్ట్రానిక్ షో రూమ్‌లో జరిగిన అగ్నిప్రమాదం విషయమై ఫోరెన్సిక్ శాఖ నుంచి వివరాలు తీసుకున్నామని గోమతి ఎలక్ట్రానిక్ షో రూమ్‌లో గ్యాస్ మిక్చర్ అవ్వటం వల్లనే అగ్ని ప్రమాదం జరిగిందని తేలిందని తెలిపారు.షో రూమ్‌లో గ్యాస్ సిలిండర్ పేలలేదని, షోరూమ్ ముందున్న కారులో కూడ బ్లాస్ట్ కూడ జరగలేదని క్లారిటీ వచ్చిందని ఆయన తెలియజేశారు.అగ్నిప్రమాదంలో గాయాలు అయిన వారి శరీరంపై తెల్ల గాయాలు ఉన్నాయని గ్యాస్ మిక్చర్ వల్ల జరిగే అగ్ని ప్రమాదంలో శరీరంపై గాయాలు తెల్లగా ఉంటాయని ఫోరెన్సిక్ శాఖ నివేదికలో తేలిందని ఆయన తెలిపారు.అగ్ని ప్రమాదంలో ఇద్దరు చనిపోయారని,ఎనిమిది మందికి గాయాలు అయ్యాయని ఆయన తెలియజేశారు.కాగా గతంలో అగ్నిప్రమాదం జరిగిన రెండు షోరూమ్‌లను డిసిపి కిరణ్ ఖారే ప్రభాకర్ సందర్శించారు.షోరూమ్‌లో అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని యజయానులకు ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఛత్రికాన ఏసిపి చంద్రశేఖర్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.




వివరాలను వెల్లడిస్తున్న డిసిపి కిరణ్ ఖారే ప్రభాకర్

## మహిళపై కత్తితో దాడి

**ఫిలింనగర్, నవంబర్ 29, ప్రభాతవార్త:** తనతో కలిసి ఉన్న ఒక మహిళపై కత్తితో దాడి చేసిన సంఘటన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకొంది. బంజా రాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. బంజా రాహిల్స్‌లోని ఎన్బీనగర్ ప్రాంతంలో నివసిం చే ఒక మహిళకు 2015లో వివాహమై కుమారుడు, కుమార్తె ఉన్నారు. భర్తతో ఏర్పడిన విభేదాల నేపథ్యంలో భర్తకు దూరంగా ఉంటుంది. ఈ క్రమంలోనే ప్రగతి నగర్‌లో హోటల్ నిర్వహించే తేజ అనే వ్యక్తితో ఆమెకు పరిచయం ఏర్పడింది. ఇద్దరి మధ్య సాన్నిహిత్యం పెరిగి ఒకే ఇంట్లో కలిసి జీవిస్తున్నారు. కాగా గత కొద్ది రోజులుగా తేజ ప్రవర్తనలో మార్పు వచ్చింది. మహిళ వ్యక్తిగత వీడియోలు, ఫొటోలు సామాజిక మాధ్యమాల ద్వారా వైరల్ చేస్తానంటూ బెదిరింపులకు పాల్పడ్డాడు. శుక్రవారం రాత్రి మహిళతో గొడవ పడి ఆమె ఛాతి సమీపంలో కత్తితో పొడిచి అక్కడి నుంచి పారిపోయాడు. దీంతో స్థానికులు ఆమెను ఉస్మానియా ఆసు పత్రికి తరలిం చారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం : కార్పొరేటర్

**చిక్కడపల్లి నవంబర్ 29 ప్రభాతవార్త :** గాంధీనగర్ డివిజన్‌లో పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్థానిక కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ అన్నారు. శనివారం అశోక్ నగర్ స్ట్రీట్ నెంబర్ 13 ప్రాంతంలో స్థానికుల విజ్ఞప్తి మేరకు బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, బిజెపి నేతలతో ఆ ప్రాంతంలో పర్యటించిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మంచినీటి సరఫరా లోప్రెషర్, రోడ్డు గుంతలు పడి పాదచారులకు ఇబ్బందికరంగా మారిందని ఫిర్యాదు చేసారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ వాటర్ వర్క్స్ వర్క్ ఇన్స్పెక్టర్ శంకర్ , ఇంజనీరింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్ లను అక్కడికి పిలిపించి స్థానికుల సమస్యలు వారికి వివరించారు.మంచినీటి లోప్రెజర్ సమస్యపై ప్రత్యేక చర్యలు చేపట్టి సమస్యను వెంటనే పరిష్కరించాలని, అలాగే గుంతలు పడి దెబ్బతిన్న రోడ్డుకు మరమత్తులు జరిపించాలని అధికారులకు సూచించారు. స్థానికుల ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి



శనివారం అశోక్ నగర్ ప్రాంతంలో సమస్యలను అడిగి తెలుసుకుంటున్న గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్

వహించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్, సీనియర్ నాయకులు రత్న సాయి చంద్, దామోదర్, శ్రీకాంత్,సత్తి రెడ్డి,సురేష్ రాజు,ఆనంద్ రావు,జ్ఞానేశ్వర్,మరియు స్థానికులు విక్రమ్ సాయి, డా"ఫరీదుద్దీన్,సాయి రామ్ గౌడ్, ఇమ్రాన్,మీరా తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధిపై చర్చించిన మంత్రి దామోదర రాజనర్సింహా

**ప్రతిపాదన పత్రాన్ని మంత్రికి అందజేసిన బండి రమేష్,విశాల్**



మంత్రి దామోదర రాజనర్సింహను కల్సి శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయ అభివృద్ధిపై చర్చిస్తున్న బండి రమేష్,విశాల్.

**బేగంపేట నవంబరు 29,ప్రభాతవార్త** బేగంపేట ప్రకాశం నగర్ లోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయం ఆలయ పునర్నిర్మాణం,అభివృద్ధిపై టీపీసీసీ ఉపాధ్యక్షులు,కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్,సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విశాల్ సుధాం బస్తీ వాసులు,ఆలయ ప్రధాన అర్చకులు బంజారాహిల్స్‌లోని తెలంగాణా మంత్రుల నివాసంలో వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ,సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర రాజనర్సింహను శనివారం కల్సిఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలంటూ కోరారు.స్పందించిన మంత్రి దామోదర రాజనర్సింహ ఆలయ అభివృద్ధి,పునర్మిర్మాణానికి కావాల్సిన నిధుల విషయమై సంబంధిత శాఖ అధికారులతో చర్చించి దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తో చర్చించి ఆలయ అభివృద్ధికి కావాల్సిన సహకారం అందిస్తామన్నారు.వారందించిన ప్రతిపాదనను పరిశీలించిన మంత్రి కొన్ని మార్పులు ,చేర్పులను సూచించారు.తప్పకుండా సహకరిస్తానంటూ వారికి హామీ ఇచ్చారు.మంత్రిని కల్సిన వారిలో ఆలయ అర్చకులు మఠం సదాశివుడు, శేఖర్, చిరంజీవి, కృష్ణారావు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య స్కూల్‌లో నాసా కిట్స్ పంపిణీ



కార్యక్రమంలో పాల్గొన్న గెస్ట్, ప్రిన్సిపల్, విద్యార్థులు

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 28, ప్రభాతవార్త** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని మంచాల రోడ్డులోని శ్రీచైతన్య స్కూల్ లో నాసా కిట్స్ పంపిణీ కార్యక్రమం గురునానక్ యూనివర్సిటీ సివిల్ ఇంజనీరింగ్ విభాగం హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ రఘువీర్ నర్సింగ్ చేతుల మీదుగా శనివారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ శ్రీచైతన్య స్కూల్స్ చైర్మన్ యం.శ్రీధర్, డైరెక్టస్ శ్రీవిద్య, ఎజియం శ్రీ పి.వెంకట్ గౌడ్ అభినందనలతో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో చీఫ్ గెస్ట్ గా వ్యవహరించిన డాక్టర్ రఘువీర్ నర్సింగ్ పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ.. వారిలో ఆసక్తి కలిగించే రకరకాల ప్రశ్నలు వేస్తూ, వారికి స్పేస్‌కి సంబంధించిన అనేక విషయాలను వివరించి భవిష్యత్తులో శాస్త్రజ్ఞులు కావడానికి వారిలో ఆసక్తి పెంపొందించడం జరిగింది. స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ ఈకార్యక్రమంలో ప్రసంగిస్తూ శ్రీచైతన్య సంస్థలో చదివిన విద్యార్థులు ప్రతి సంవత్సరం ఇంజనీర్లు గా, డాక్టర్లు గా, ఐఎఎస్ ఇలా వివిధ హోదాలలో బయటికి వస్తున్నారని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దగల శాస్త్రవేత్తలను కూడా తయారు చేసే కార్యక్రమంలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. హైస్కూల్ కోఆర్డినేటర్ డి. రమేష్ మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఇబ్రహీంపట్నం నుండి మంచి శాస్త్రవేత్తలు రావాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో ఇంకా వైస్ ప్రిన్సిపాల్ యం. శ్రావణి, హైస్కూల్ డీన్ కె. ప్రవీణ్, సిబ్యాచ్ ఇంఛార్జి శ్రీనివాస్, స్కూల్ నాసా ఇంఛార్జి శశికాంత్ తదితరులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## అవకాశాన్ని కల్పించండి.. గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా

**-సర్పంచ్ అభ్యర్థి చాకలి శేషిరేఖ యాదయ్య**



**కేశంపేట నవంబర్ 29 ప్రభాతవార్త** సర్పంచ్ గా అవకాశాన్ని కల్పిస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపించి చూపిస్తా. కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి చాకలి శశిరేఖ యాదయ్య. శనివారం పాపిరెడ్డి గూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు కేశంపేట తాజా మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డితో కలిసి నామినేషన్ వేశారు.

## పంచాయతీ ఎన్నికల సందడి

**: కొత్తూరులో నామినేషన్ల వెల్లువ**



**కొత్తూరు, నవంబర్ 29, ప్రభాతవార్త:** కొత్తూరు మండలంలో పంచాయతీ ఎన్నికల ఉత్సాహం శనివారం చివరి రోజున మరింతగా ఊపందుకుంది. నామినేషన్ల దాఖలు చివరి రోజు కావడంతో అభ్యర్థులు భారీ సంఖ్యలో చేరికయ్యారు. రోజు మొత్తం 53 మంది సర్పంచ్ అభ్యర్థులు, 249 మంది వార్డు సభ్యులు తమ నామినేషన్లు సమర్పించినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. గ్రామాల వారీగా నామినేషన్లు, మల్లాపూర్ 5, మల్లాపూర్ తండా 3, తీగాపూర్ 3, గూడూరు 3, మక్తగూడ 2, కొడిచెర్ల 7, కొడిచెర్ల తండా 5, ఎస్బీ పల్లి 3, పెంజర్ల 8, సిద్ధాపూర్ 4, వై.ఎం. తండా 3, ఇనుల్నర్వ 6, ఎన్నికల ప్రక్రియలో భాగంగా చివరి రోజు పెద్ద సంఖ్యలో అభ్యర్థులు హాజరుకావడంతో మండల పరిధిలో ఎన్నికల వేడి స్పష్టంగా కనిపించింది. నామినేషన్ దాఖలు ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని అధికారులు తెలిపారు.

## బ్రహ్మయ్య మృతి కార్మిక లోకానికి తీరని లోటు

**యాచారం, నవంబర్29, ప్రభాతవార్త** కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజాశ్రేయసే తన జీవిత ఆశయంగా పనిచేసిన సిపిఎం పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి (సిఐటియు) పెండ్యాల బ్రహ్మయ్య శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. గత 20 సంవత్సరాలుగా సిఐటియు అంటే బ్రహ్మయ్య బ్రహ్మయ్య అంటే సిఐటియు లాగా కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ వారికి అండగా నిలిచారు. అంగన్వాడి,ఆశ వర్కర్లు, మధ్యాహ్నం భోజనం, ఫిట్టర్ వెల్డర్, హమాలి,,మేస్త్రీ,వివిధ కార్మిక సంఘాల సమ్మెకృత కోసం సంఘాల ఏర్పాటు చేసి సంఘటితం చేస్తూ వారి హక్కుల సాధనలో బ్రహ్మయ్య ప్రజానాయకునిగా గొప్ప పేరు పొందారు. గ్రామాలలో సిఐటియు అంటే తెలియని వారికి బ్రహ్మయ్య ద్వారానే తెలిసిందని చెప్పవచ్చు అంటున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రోడ్డు పై ఎన్నో ధర్నాలు రాస్తారోకులు చేసి ఉద్యమ సారధిగా నిలిచారు. ఆయనకు ఇద్దరు కుమారులు భార్య ఎంతో సాధారణ జీవితం జీవిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఆశ వర్కర్ల వేతనాల కోసం ఆయన వారికి వెన్నంటు ఉంటూ ఎంతగానో పోరాటం చేసిన వ్యక్తిగా నిలిచారు. మధ్యాహ్నం భోజన పథకంలో ఆయన ప్రతిరోజు ప్రతిక్షణం వారికి రావాల్సిన డబ్బులు ఇప్పించడంలో కీలకపాత్ర పోషించారు. కార్మికులను హైదరాబాద్ తీసుకువెళ్లి నిరసన తెలపాల్సి ఉంటే ఉదయాన్నే లేచి వారిని మేలుకొలుపుచేసి చైతన్య పరుస్తూ పోరాటం చేసిన యోధుడుగా పేరుగాంచారు. ఆయన మృతిని యాచారం మండల ప్రజలు కార్మికులు జీర్ణించుకోలేకపోతున్నారు. యాచారం అనుబంధ గ్రామమైన గాండ్లగూడ గ్రామంలో విషాద ఛాయలను నెలకొన్నాయి.

## రోడ్డుకు ఇరువైపుల మరమత్తులు



రోడ్డు మరమత్తులు చేయిస్తున్న డాక్టర్ కుద్బుద్దీన్

**కుల్కచర్ల, నవంబర్29:** ప్రభాతవార్త:తరచు ప్రమాదలు జరుగుతున్న పటించుకునే వారే కరువైయ్యరని డాక్టర్ కుద్బుద్దీన్ అన్నారు. మండల పరిధిలోని బండవెల్కిచర్ల రోడ్డుకు ఇరువైపుల ప్రమాదకరంగా గుంతలు ముళ్ల కంపలుఉండడంతో ప్రయాణికులకు తరచు ప్రమాదాలు జరుగుతున్నాయని తన సోంత డబ్బులతో శనివారం రోడ్డు మరమత్తులు డోజర్ సహాయంతో చేయించారు. ఈ సందర్భంగా డాక్టర్ కుద్బుద్దీన్ మాట్లాడుతూ.. అధికారులు నిర్లక్ష్యంతో తరుచు ప్రమాదాలు జరుగుతున్న యన్నారు. రోడ్డు మాలుపులున్న చోట సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ వార్తకు పోటో ఉంది

## డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సహయం అందజేస్తున్న టిఎన్‌టియుసి యూనియన్ డ్రైవర్లు

**..రూ.10 వేలను అందించిన టిఎన్‌టియుసి యూనియన్ డ్రైవర్లు**

పెద్దేముల్, నవంబరు 29, ప్రభాతవార్త: గత నాలుగు రోజుల క్రితం మొయినాబాద్ దగ్గర రెండు కార్లు ఢీ కొన్న ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన తోటిడ్రైవర్ గొట్టిగ కలాన్ వెంకటేష్ మృతిచెందిన విషయం విదితమే. రొడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వెంకటేష్ కుటుంబ సభ్యులకు తాండూరు టిఎన్‌టియుసి యూనియన్ సభ్యులు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ రొడ్డు ప్రమాదంలో మరణించిన నిరుపేద డ్రైవర్ గొట్టిగ వెంకటేష్ కుటుంబాన్ని ప్రభుత్వ ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌టియుసి యూనియన్ నాయకులుశివరాజ్, వడ్డె రాజు, వెంకటేశం, అంబరీష్, సి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

**జిల్లేడు చౌదరి గూడెం, నవంబర్ 29,** ప్రభాతవార్త, జిల్లేడు చౌదరిగుడా మండలంలోని లాల్ పాడు చౌరస్తాలో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని తనిఖీలునిర్వహిస్తున్నపోలీసులుపట్టుకున్నారు. మండలంలోని వనంపల్లి గ్రామానికి చెందిన టీఎస్ 15 ఇ కె 0580 నెంబర్ గల షిఫ్ట్ డిజైర్ కార్ లో మద్యం తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. కారులో 34 బీర్ బాటిల్ ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కారులో ఉన్న వ్యక్తులను పోలీస్ స్టేషన్ తరలించినట్లు ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం..

.విద్యుత్ ఏఈఈ రవికుమార్

కొందుర్గు నవంబర్ 29 ప్రభాతవార్త. మండల పరిధిలో నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని మండల విద్యుత్ ఏ. ఈ. ఈ. రవికుమార్ తెలిపారు.ఆదివారం నాడు మండల పరిధిలోని శ్రీరంగాపూర్ నుండి కొందుర్గు వరకు 33 కెవి విద్యుత్ నూతన లైన్ ఏర్పాటు చేయడంలో భాగంగా పనులు జరుగుతున్నందున ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందనిన ట్రాన్స్కొ. ఈఈ రవికుమార్ తెలిపారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు

## ప్రతి గ్రామ పంచాయితీలో సర్పంచ్ బరిలో ఉండాలి

–బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.సదానంద్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.సదానంద్‌రెడ్డి

**వికారాబాద్, నవంబర్ 29, ప్రభాతవార్త ః** స్థానిక సంస్థల ఎన్నికలైన గ్రామ పంచాయితీ సర్పంచ్, వార్డు సభ్యుల బరిలో బీజేపీ తరఫున బరిలో నిలిచి పదవులు కైవసం చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.సదానంద్‌రెడ్డి అన్నారు. శనివారం వికారాబాద్ మండల బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం మండల అధ్యక్షులు శివరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి గ్రామంలో అవకాశం ఉన్న చోట సర్పంచ్‌గా, వార్డ్ మెంబర్‌గా పార్టీ తరఫున అభ్యర్థులను పోటీలో నిలబెట్టాలని సూచించారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ పై వ్యతిరేకతతో ఉన్నారని, 6 గ్యారెంటీలు అని ప్రజల ను మోసం చేశారని అన్నారు. ప్రతి గ్రామంలో బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజల ు ఎంతో ఉత్సాహంతో ఉన్నారని తెలిపారు. అభ్యర్థులకు మద్దతుగా బీజేపీ కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అసెంబ్లీ ఇంచార్జ్ నవీన్, పార్లమెంట్ కో కన్వీనర్ అమరేంద్ రెడ్డి, జిల్లా జడ్పీటీసీ ఎన్నికల కన్వీనర్ బస్వలింగం, జిల్లా కౌన్సిల్ మెంబర్ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి 2వ దశ ఎన్నికల నామినేషన్లు

-ఎంపిడిఓ సృజన సాహిత్య

మోమిన్‌పేట్, నవంబర్ 29, ప్రభాతవార్త ః నేటి నుండి 2,వ 2025, సాధారణ ఎన్నికల ు పురస్కరించుకుని మోమిన్ పేట్ మండలంలోని 29, గ్రామపంచాయతీలకు గాను ఈ నెల 30 నుండి డిసెంబర్ 2 వరకు మోమిన్‌పేట్ మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీలకు సంబందించిన సర్పంచు, మరియు వార్డు సభ్యుల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతుందని ఆమె తెలిపారు. పైన తెలిపిన తేదీలలో ఉదయం 10:30 గం. నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేష న్లు స్వీకరించుట జరుగుతుందని అన్నారు. నామినేషన్ దరఖాస్తు విధానము కావలసిన డాక్యూమెంట్ల వివరములు ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయము లో పొందుపరచుట ఇట్టి క్లస్టర్ల పరిధిలోని గ్రామపంచాయతీల వివరముల పట్టికలు, అవసరమగు సామాగ్రి ్రతి కార్యదర్శులకు మండల పరిషత్ కార్యాలయంలో అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పర్యవేక్షణ అధికారి రాజమల్లయ్య, ఎంపిఓ యాదగిరి పాల్గొన్నారు.

# దివ్యాంగుల ప్రేరణకు క్రీడాపోటీలు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 29 ప్రభాతవార్త :**

మహిళా శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం సరూర్ నగర్ స్టేడియంలో జిల్లాలోని దివ్యాంగులకు క్రీడాపోటీలు నిర్వహించారు. అంతకు ముందు క్రీడాకారులకు నాక్టో ట్రస్ట్ వారి సౌజన్యంతో క్రీడా టీషర్టులను అందించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమాధికారిణి ఎల్. శ్రీలత మాట్లాడుతూ... సమాజంలో దివ్యాంగులు సాధారణ పౌరులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తూ స్ఫూర్తి ప్రదాతలుగా నిలుస్తారన్నారు. దివ్యాంగుల తల్లిదండ్రుల కన్నా టీచర్లు, గార్డియన్లు తోడుగా నిలిచి వారికి సకాలంలో సరైన ప్రోత్సాహాన్ని అందించాలన్నారు.

ఇలాంటి వేడుకలు నిర్వహించడం ద్వారా దివ్యాంగులు ఎవరిపైనా ఆధారపడకుండా మనోస్థైర్యం పెరుగుతుందన్నారు. జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొన్న వారందరూ రాష్ట్రస్థాయిలో కూడా అద్భుతమైన విజయాలను సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయిలోని వివిధ దివ్యాంగుల సంఘాలు, వసతి గృహాల విద్యార్థులు, దివ్యాంగుల స్వచ్ఛంద సంస్థలు, ఐసిడిఎస్



క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న శిశు సంక్షేమాధికారిణి ఎల్. శ్రీలత

శాఖలోని సీడీపీవోలు, సూపర్ వైజర్లు, డిడబ్ల్యూవో ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అభ్యర్థుల పరుగులు..నామినేషన్‌ల జోరు



నామినేషన్ దాఖలు పత్రాలను అందిస్తున్న అభ్యర్థి

**కొడంగల్, నవంబర్29ప్రభాతవార్త:**

సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా నామినేషన్‌ల పర్వం నేటితో ముగిసింది. నామినేషన్‌ల దాఖలుకు మూడు రోజుల పాటు గడువు ఉండడంతో మొదటి, రెండు రోజులు మందకోడిగా సాగినా చివరి రోజు శనివారం నామినేషన్‌ల పర్వం జోరందుకుంది. చివరి రోజు కావడంతో ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉత్సహం చూపిన అభ్యర్థులు ఉరుకులు పరుగులు పెట్టారు

.సాయంత్రం 5 గంటల వరకు గడవుదు ఉండడంతో సమయంలోపే నామినేషన్ దాఖల కేంద్రానికి చేరుకోవదంతో అభ్యర్దులకు టోకెన్‌లు అందించారు .నామినేషన్‌లు దాఖలు కార్యక్రమం రాత్రి 10గంటల వరకు కొనసాగే అవకాశం ఉందని ఎన్నికల అధికారులు తెలిపారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



ఖాతాదారులకు అవగాహన కల్పిస్తున్న బ్యాంకు సిబ్బంది

**కుల్కచర్ల, నవంబర్29 ప్రభాతవార్తః** సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ కోటేశ్వర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు సిఎస్‌పిఆధ్వర్యంలో సైబర్ మోసాలపై అవగాహనకార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగావారుమాట్లాడుతూ...బ్యాంకు పేరుతోవాట్సాప్ గ్రూప్‌ల ద్వారా ఎపికే లింకులు వస్తున్నయ నిలింకులు ఒపెన్ చేయాకుడదన్నరు. సైబర్‌నేరగాళ్లపట్లమోసపోయినట్లయితే వెంటనే 1903కి కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు సిఎస్‌పి నిర్వహకులు ఎం. వెంకటేష్, ఫిల్డ్‌ఆఫిసర్ విష్ణుమేర్తి,

## పోటా పోటీగా నామినేషన్ దాఖలు



**నందిగామ నవంబర్ 29 ప్రభాతవార్త:**

పారిశ్రామిక ప్రాంతంగా, రియల్ ఎస్టేట్ పరంగా అభివృద్ధి చెందుతున్న నందిగామ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల సంగ్రామం పోటాపోటీగా సాగనుంది. నామినేషన్ల చివరి రోజు శనివారం కాంగ్రెస్ బలపరిచిన కొమ్ము కృష్ణ రెండవ సెట్ నామినేషన్ వేశారు. అలాగే బిఆర్ఎస్ బలపరిచిన కొమ్ము వెంకటయ్య నామినేషన్ వేశారు. ఇద్దరు అన్నదమ్ములు సర్పంచ్ అభ్యర్థిగా నువ్వా నేనా రీతిలో తగ్గేదే లేదంటూ నామినేషన్లు వేశారు. ఈ ఎన్నికల సంగ్రామంలో కొమ్ము బ్రదర్స్ ఇద్దరికి జిల్లెల్ల బ్రదర్స్ వెంకట్ రెడ్డి, మరొకరు బాల్ రెడ్డి లు ముందుండి సపోర్ట్ చేయడం ప్రత్యేకతను సంతరించుకుంది. అన్న తమ్ముళ్ల మధ్య జరిగే ఈ బిగ్ ఫైట్ లో ఎవరు గెలుస్తారో..మరెవరు ఒడుతారో వచ్చే నెల 11 వరకు వేచి చూడాల్సిందే.)

## వేగవంతంగా నిర్మాణ పనులు



**..మేడ్చల్ డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్**
**..తూంకుంట మున్సిపల్ నిధులు రూ.55.5లక్షల**
**శామీర్‌పేట, నవంబరు 29, ప్రభాతవార్త**

శామీర్‌పేటలో డ్రైనేజీ సమస్య తీర్చటానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను వేగవంతం చేసేలా చూస్తామని, ప్రజలకు మెరుగైన మౌళిక వసతులు అందించటం ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, శామీర్‌పేట, తూంకుంట ప్రాంతాల్లో అభివృద్ధి పనులు ఇక మరింత వేగవంతంగా జరిగే విధంగా చూస్తామని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ స్పష్టం చేశారు. శనివారం శామీర్‌పేట గ్రామంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టటానికి తూంకుంట మున్సిపల్ నిధులు రూ.55.5లక్షల రూపాయలు మంజూరు ఉండటంతో ఆ నిర్మాణ పనులకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్‌తో కలిసి శామీర్‌పేటకు విచ్చేసి డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్ ముహూర్తం చేశారు. ఆ తరువాత ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ శామీర్‌పేట ప్రాంతంలో పెరుగుతున్న జనాభా దృష్ట్యా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ అత్యవసరం అయిందని వెంటనే ఆ దిశగా డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టటానికి మంజూరు చేయించినట్లు తెలిపారు. అభివృద్ధి పనులు సకలాంలో పూర్తి చేసేలా తగు చర్యలు అధికారులు తీసుకునేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.

శామీర్‌పేటకు అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులకు మున్సిపల్ నుంచి నిధులు మంజూరు చేయించినందుకు ఆయనకు స్థానిక నాయకులు దన్యవాదాలు తెలియజేశారు. దీనిలో వారితో పాటు రాష్ట్ర హాజ్‌కమిటీ మెంబర్ ఎండి ముజీబ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బి.నర్సింలుయాదవ్, జిల్లా ఆర్టీఏ మెంబరు బి.జైపాల్‌రెడ్డి, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అద్యక్షులు తుంకి రమేశ్, మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు డి.వెంకటేశ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, నాయకులతో కలిసి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ముహూర్తం చేశారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట గ్రామ మాజీ సర్పంచు బి.కిషోర్‌యాదవ్, కట్టమైసమ్మ ఆలయ అభివృద్ధికమిటీ చైర్మన్ ఎం.మహేందర్‌యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు జి.బాల్‌రాజ్‌గౌడ్, మేడ్చల్ ఎఎంసి డైరెక్టర్ తుంకి బిక్షపతి, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, మాజీ ఎంపిటిసిడి.సాయిబాబు, నాయకులు వి.అశోక్, ఎం.అంజనేయులు, వంగ నర్సింహ్మారెడ్డి, రవీందర్‌రెడ్డి, బాల్‌రాజ్, యాదగిరి, నర్సింగ్‌రావు, అమరేందర్, ఆర్.శ్రీనివాస్, అఫ్జల్‌ఖాన్, ఆనంద్‌గౌడ్, రమేశ్, ఇర్ఫాన్, ఆర్.శశిధర్‌రెడ్డి, వి.శశాంత్, మేందర్, కత్తి రమేశ్, పలువురునాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్‌కి కదిలిన గ్రామం

## సర్పంచ్ అభ్యర్థిగా బి.రవీంద్ర నరసింహారెడ్డి నామినేషన్..

**దుద్యాల్, నవంబర్29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని హకీంపేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బి. రవీంద్ర నర్సింహారెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. బి.రవీంద్ర నరసింహారెడ్డి నామినేషన్ కార్యక్రమానికి గ్రామస్తులు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున తరలివచ్చారు. డప్పు, మేళాలతో ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న హకీంపేట్ ను ఎడ్యుకేషనల్ హబ్, ఇండస్ట్రియల్ క్యారిడార్ గా మార్చేందుకు కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి, రవీంద్ర నరసింహారెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని గ్రామస్తులు తెలిపారు. ఇంటర్మీడియట్, డిగ్రీ చదువుకోవాలంటే వేరే ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని చాలామంది చదువుకు దూరమయ్యారని అలాంటిది మన గ్రామానికే ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, వ్యవసాయ, మెడికల్, నర్సింగ్, పారామెడికల్ కళాశాలలు సైనిక్ పాఠశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు హకీంపేట్ లో ఏర్పాటు కావడానికి కృషి చేశానన్నారు. హకీంపేట్ త్వరలోనే రెవె న్యూ డివిజన్ కాబోతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో రాష్ట్రంలోనే కొండారెడ్డిపల్లి తర్వాత హకీంపేట్‌ను వేగంగా అభివృద్ధి చేసి చూపిస్తానని ఒక్క అవకాశం ఇవ్వాలని నరసింహారెడ్డి కోరారు. హకీంపేట్ భవిత యువత చేతిలో ఉందని గ్రామం నుండి ఏమి ఆశించడం లేదని, గ్రామాన్ని అభివృద్ధి చేయాలి.. నా గ్రామ ప్రజలకు విద్యా, ఉపాధి కల్పించాలనే దృఢ సంకల్పంతో ఉన్నామన్నారు. ఒక్క రూపాయి అవినీతి జరగకుండా



సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న బి.రవీంద్ర నరసింహారెడ్డి

గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని వెంకటేశ్వరుని సాక్షిగా ప్రమాణం చేస్తున్నామన్నారు. ఇదివరకే 6 కోట్ల వరకు నిధులు తెచ్చి అభివృద్ధి చేశామని రేవంత్ రెడ్డి దగ్గర కూర్చొని నిధులు తెచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. శంషాబాద్ టు హకీంపేట్ కి 10 లైన్ల రోడ్డు రాబోతుందన్నారు. గ్రామాన్ని అభివృద్ధి చేయాలని ఆశయంతో ఉన్నామని అన్నారు. 1959లో గ్రామ పంచాయితీ ఏర్పడగా తన తండ్రి గజ్జెల బాల్ రెడ్డి మొదటి సర్పంచ్ గా చేశారని మళ్లీ ఇప్పుడు మా కుటుంబానికి అవకాశం వచ్చిందని అందరూ ఆశీర్వదించాలని గ్రామస్తుల ు కోరారు.

## బిఆర్ఎస్‌లో చేరిక



డివైకి కండువా కప్పి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే

**పెద్దేముల్, నవంబరు29, ప్రభాతవార్త:** మండలబిఆర్ఎస్‌సీనియర్‌నాయకులు డివై నర్సిములు కాంగ్రెస్‌కు గుడ్‌బైచెప్పారు. శనివారం తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి సమక్షంలో డివై నర్సిములు బిఆర్ఎస్ పార్టీతీర్థం పుచ్చుకున్నారు. ఈసందర్భగా డివైనర్సిములుమాట్లాడుతూతప్పుడుహమీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ప్రస్తుతంఅట్టి హమీలను నెరవేర్చనందుకు గ్రామాలో ప్రజలునిలదీస్తున్నారని, వారికిఏంచెప్పాలోతెలియకపార్టీనివీడుతున్నట్లు చెప్పారు. సీనియర్ నాయకులుసాయిపూర్ నర్సిములు, మండల బిఆర్ఎస్‌పారీ అధ్యక్షుడు కోహీర్‌శ్రీనివాస్, నరేష్‌రెడ్డి, షిబ్లి, రంగయ్య, డివై ప్రసాద్, కుమ్మరివిఠల్, మంబాపూర్ యాదయ్య, బోయిని నర్సిములు పాల్గొన్నారు.

## ఎన్నికలు సజావుగా జరగాలి



**తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్**

**పెద్దేముల్, నవంబరు29, ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు సహకరించాలనిమండలతహసిల్దార్‌వెంకటేష్ ప్రసాద అన్నారు. శనివారం పెద్దేముల్‌మండలంగొట్లపల్లి, ఇందూరుక్లస్టర్లను ఆయన సందర్శించారు. ఈసందర్బంగాతహసిల్దార్‌వెంకటేష్ ప్రసాద్ మాట్లాడుతూ నామినేషన్‌పత్రాలలో ఎవైనతప్పులుంటేఅధికారులు క్షణ్ణంగా పరిశీలించి అభ్యర్థులకు తెలియజేయాలని అన్నారు. నామినేషన్ పత్రాలకు సంబంధించిన విషయాలన ుఅభ్యర్థులకు అర్థంఅయ్యేలావివరించాలని అన్నారు.

## గ్రామాల్లో మొదలైన ఎన్నికల హడావిడి

**మోమిన్‌పేట్, నవంబర్29, ప్రభాతవార్తః** గ్రామాలలో ఎన్నికల హడావిడి మొదలైంది. రెండు సంవత్సరాలుగా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సర్పంచ్ ఎన్నికల ుపజలు వెయ్యి కళ్లతో ఎదురు చూశారు. ప్రస్తుతం మండలంలోని వివిధ గ్రామాల్లో ఎన్నికల వాతావరణం నెలకుంది అని పలువురు చర్చించుకుంటున్నారు. ఏ గ్రామంలో చూసిన ఎన్నికల మాటలు తప్ప మరోక మాట వినిపించటం లేనట్టే కనిపిస్తుంది. ప్రస్తుతం ఎన్నికల తేది ప్రకటించగానే సర్పంచ్ అభ్యర్థులు వివిధ రాజకీయ పార్టీలలో నుండి ముందుకు వస్తున్నారు. గ్రామాలలో చర్చలు జరిపి అభ్యర్థుల పేర్ల ు మండల, జిల్లా పార్టీ అధ్యక్షుల దగ్గరికి పంపగా పార్టీ అధ్యక్షుడు సూచించిన వారికే అవకాశం ఇవ్వాలని సూచించటంతో మిగిత వారికి అవకాశం దక్కదేమోనని అభ్యర్థులు నిరాశలో ఉన్నట్లు సమాచారం. బడా నాయకులు నిరాశ చెందినవారికి పార్టీ తరపున నచ్చజెప్ప పనిలో నిమగ్నమయ్యారు. సర్పంచ్ అభ్యర్తు లుగా ఎవరెవరు బరిలో ఉంటారనేది వేచి చూడాల్సి ఉంది.

### 29 గ్రామపంచాయతీలకు ఎన్నికలు

**డిసెంబర్ 14, ఆదివారం** ఎన్నికలు జరుగనున్నాయి. నామినేషన్ల ఉప సంహరరణ అనంతరం గ్రామాలలో రాజకీయ వేడి మరింత వేడెక్కే అవకాశం ఉంది. సర్పంచి అభ్యర్థులతో పార్టీల నాయకులు జోరుగా చర్చలు జరుగుతున్నాయి.

## రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలు ప్రారంభం



ః పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

**మేడ్చల్, నవంబర్ 29, ప్రభాతవార్త ః** 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ చాంపియన్ క్రీడలు ప్రారంభం అయ్యాయి. గుండ్లపోచంపల్లి మున్సిపల్ కండ్లకోయలోని సన్ ఫ్లవర్ వేదిక్ స్కూల్ లో రెండు రోజుల పాటు ఈ బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రాష్ట్రంలోని పాత 10 జిల్లాల నుండి అండర్ 14 విద్యార్థిని, విద్యార్థులు ఈ క్రీడల్లో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. ఇక్కడ 12 మందిని సెలెక్ట్ చేసి జాతీయ స్థాయి పోటీలకు పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల విద్యాధికారి శంకరయ్య, ఎస్ జి ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కిష్టయ్య, టి జి పాట రాష్ట్ర జనరల్ సెక్రెటరీ నాగరాజు గౌడ్, సన్ ఫ్లవర్ వేదిక్ స్కూల్ ఉపాధ్యాయులు, బాస్కెట్ బాల్ కోచ్ లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి

**మేడ్చల్, నవంబర్ 29, ప్రభాతవార్త ః** ఔటర్ రింగురోడ్డుపై జరిగిన ప్రమాదంలో లారీ డ్రైవర్‌మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంమేడ్చల్‌మండలపరిధి మునీరాబాద్ సమీపంలోని ఔటర్ రింగురోడ్డు మీద ప్రయాణిస్తున్న కారును గ్యాస్ లోడుతో వెలుతున్న లారీ డీ కొట్టి రోడ్డు కింద పడిపోయింది. ఈ ఘటనలో లారీ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తలరించారు. ఈ మేరకు మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పంచాయితీలో కలిసొచ్చిన రిజర్వేషన్ !

**ఒకే ఇంటికి సర్పంచ్, వార్డు సభ్యుల పోటీకి చాన్స్**

**తాండూరు, నవంబరు 29, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం బషీరాబాద్ మండలంలో పంచాయితీ రిజర్వేషన్ ఓ కుటుంబానికి జాక్ పాట్..లా కలిసొచ్చింది. ఎన్నికల్లో ఒకే ఇంటికి సర్పంచ్ పదవితో పాటు రెండు వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేసే అవకాశం దక్కింది. ఈ సంఘటన జిల్లాలోనే ఆసక్తి కరంగా మారింది. బషీరాబాద్ మండలం మంతన్‌గౌడ్ గ్రామానికి పంచాయితీ ఎన్నికల్లో భాగంగా సర్పంచ్ స్థానం ఎస్టీ జనరల్‌కు రిజర్వ్ అయ్యింది. దీంతో పాటు రెండు వార్డులు కూడ ఎస్టీ జనరల్, ఎస్టీ మహిళకు కేటాయించారు. అయితే, గ్రామంలో 494మంది ఓటర్లు, 8 వార్డులు ఉన్నాయి. గ్రామంలో ఎస్టీ సామాజిక వర్గానికి సంబంధించి ఎరుకలి భీమప్ప కుటుంబం ఒక్కటే ఉంది. ఎరుకలి భీమప్ప తన భార్య వెంకటమ్మతో కలిసి గ్రామంలో బుట్టలు అల్లుతూ జీవనం సాగిస్తున్నారు. ఆయన ఇద్దరు కుమారులు ఎల్లప్ప, మహేష్, కోడళ్లు స్వప్న, సుజాత పిల్లలతో నగరంలో ఉంటున్నారు. అయితే, గ్రామంలో ఎస్టీ సామాజిక వర్గానికి సంబందించి భీమప్ప కుటుంబం ఒక్కటే ఉండటంతో సర్పంచ్ పదవితో పాటు రెండు వార్డు స్థానాలు వారి కుటుంబానికే దక్కనున్నాయి. గ్రామంలో పోటీ చేసేందకు వేరే కుటుంబం కూడా లేకపోవడంతో సర్పంచ్ స్థానం ఏకగ్రీవానికే చాన్స్ అని తెలుస్తుంది. భీమప్ప కుటుంబం గత 16ఏళ్ల క్రితం ఇక్కడ స్థిరపడగాప్రస్తుతంపంచాయితీఎన్నికలువారికుటుంబపరిస్థితులు మార్చ బోతున్నాయని..గ్రామంలో జోరుగా చర్చించుకుంటున్నారు.